అభాగ్యులకు అండ

- వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా ఐదేళ్లలో జగన్ సర్కార్ రూ.601.56 కోట్ల సాయం
- ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేలకు పింఛన్ పెంపు
- హర్షం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు



మడకశిరలోని మండల సమాఖ్య కార్యాలయం

మడకశిర: అభాగ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలబడింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక పింఛన్‌దారుల కళ్లల్లో ఆనందం కనబడుతోంది. దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్ అందించడం లేదు. అయితే ఇది వైఎస్‌జగన్ ప్రభుత్వానికే సాధ్యమైంది. 2019లో వైఎస్‌జగన్ ముఖ్యమంత్రి కాగానే నెలకు పింఛన్ రూ.2 వేల చొప్పున వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు, డప్పు కళాకారులకు అందించారు. ఆతర్వాత ఏటా రూ.250 చొప్పున పింఛన్ సాయాన్ని పెంచుకుంటూ వచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2024 నుంచి పింఛన్ సాయాన్ని రూ.3 వేలకు పెంచి అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎవరైనా పింఛన్ లబ్ధిదారులు చనిపోతే వారి స్థానంలో కొత్త వారికి పింఛన్ మంజూరు చేసేవారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తూ అవ్వాతాతలను ఆదుకుంటున్నారు.

ఏటా పెరుగుతున్న లబ్ధిదారులు

నియోజకవర్గంలో వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులు ఏటా పెరుగుతున్నారు. అర్హులైన కొత్త వారికి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయడంతో లబ్ధిదారులు పెరగడానికి అవకాశం ఏర్పడింది. 2020లో 35,849 మంది, 2021లో 37,153, 2022లో 38,095, 2023లో 38,913, 2024లో 40,014 మంది లబ్ధిదారులు ఉన్నారు. 2019–20లో రూ.105.58 కోట్లు అందించగా 2023–24 నాటికి రూ.142.24 కోట్లకు పెరిగింది.

వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారుల వివరాలు ఇలా.....

సంవత్సరం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లల్లో)
2019-20	35,849	105.58
2020-21	37,153	108.84
2021-22	38,095	115.60
2022-23	38,913	129.28
2023-24	40,014	142.24

ఇంటి వద్దే పింఛన్ అందిస్తున్న వలంటీర్లు

రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పింఛన్ అందించడంలో కొత్త ఒరవడి సృష్టించింది.ఎక్కడాలేని విధంగా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమైంది. గత ప్రభుత్వంలో అవ్వాతాతల పింఛన్ తీసుకోవడాని కి పడిగాపులు పడాల్సి వచ్చేది.ఉదయం నుండి సాయంకాలం వరకు క్యూలో నిలబడి పింఛన్లు పొందేవారు.దీంతో అవ్వాతాతల తీవ్ర ఇబ్బందులు పడేవారు.అయితే ప్రస్తుత ప్రభుత్వంలో వలంటీర్ ఉదయాన్నే ఇంటి వద్దకే అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఏ కష్టం లేకుండా పింఛన్లను ప్రభుత్వం అందిస్తుండడంతో వ్వాతాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

జగన్‌ను గుండెల్లో పెట్టుకున్నాం



ముఖ్యమంత్రి జగన్‌ను గుండెల్లో పెట్టుకున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.3 వేలు పింఛన్ వస్తోంది. అది కూడా ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి పింఛన్ అందిస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. ఈరోజు కుటుంబసభ్యులే అవ్వాతాతలను సరిగా చూసుకోరు. అయితే జగన్ కన్నకొడుకులా తమను ఆదరిస్తున్నారు. –శాంతమ్మ,అమరాపురం

ఆత్మగౌరవంతో బతుకుతున్నాం



సమాజంలో ఈరోజు ఆత్మగౌరవంతో బతుకుతున్నాం. ఇది ముఖ్యమంత్రి జగన్ వల్లే సాధ్యమైంది. రూ.3 వేల చొప్పున నెలా పింఛన్ ఇస్తుండడంతో కుటుంబ సభ్యులు మా ఆలనా పాలనా బాగా చూసుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఎంతో అవసరం. ఇంకా 30 ఏళ్ల పాటు జగనే ముఖ్యమంత్రిగా ఉండాలి. –ఆలమ్మ,కాచికుంట,అమరాపురం మండలం

ప్రభుత్వం, ప్రజలకు వారధులు వలంటీర్లు


వలంటీర్లకు పురస్కారాలను అందిస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం టౌన్: ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సేవలు అందిస్తున్న వలంటీర్లు అభినందనీయులని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. గురువారం రూరల్ మండలానికి సంబంధించి వెలుగు కార్యాలయంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లకు వరుసగా రూ.15 వేలు, రూ.30 వేలు, రూ.40 వేల చొప్పున నగదు అందజేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని వలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం జగనన్న సాకారం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడంలో వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. వలంటీర్ల పేరు చెబితే చంద్రబాబు ఉలిక్కి పడుతున్నారన్నారు. జగనన్న హయాంలో పేదలకు అన్ని రకాల సేవలు అందుతుంటే చంద్రబాబు ఓర్వడం లేదని, అలాంటి వారికి రానున్న ఎన్నికల్లో మళ్లీ తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మండల కన్వీనర్ రాము, జేసీఎస్ కన్వీనర్ గిరి, సర్పంచులు లలిత, సరస్వతి, దేవరాజు, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, నాయకులు నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, తిప్పేరుద్రయ్య, నందమూరినగర్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం


కొడిగెనహళ్లిలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

- పరిగిలో మంత్రి ఉషశ్రీ చరణ్

పరిగి: ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమ పాలనతో అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని మంత్రి, పెనుకొండ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ తెలిపారు. మండలంలో గురువారం మంత్రి విస్తృతంగా పర్యటించారు. పలు పంచాయతీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. కొడిగెనహళ్లి, మోదా, శ్రీరంగరాజుపల్లి, పరిగి, ధనాపురం, పీ నరసాపురం, విట్టాపల్లి పంచాయతీ గ్రామాల్లో పర్యటించి, ఆయా గ్రామాల పరిధిలోని మొత్తం 11 సచివాలయ పరిధిలో సమీక్షలు నిర్వహించారు.

99 శాతం సంక్షేమ పథకాలను అమలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99శాతం సంక్షేమ పథకాలు అమలు చేశారని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గాంధీజీ కలలుగన్న గ్రామ పరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఏపని కావాలన్నా జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకుల చుట్టూ తిరిగేవాళ్లని, అయితే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవేమీ పట్టించుకోలేదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు చెప్పే అబద్ధపు హామీలు, కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పాటు సామాన్య వ్యక్తులపై దాడులు, కేసులతో భయభ్రాంతులకు గురి చేసేందుకు ఇప్పటికే టీడీపీ నాయకులు పన్నాగం పన్నుతున్నారన్నారు. ఇప్పటికే ఫ్యాక్షన్ రక్కసిని రూపుమాపి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహామూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, వైస్ ఎంపీపీలు వేదవతి నరసింహారెడ్డి, జయరాం, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, డీవీ రమణ, జెడ్పీటీసీ శ్రీరామప్ప, కోఆప్షన్ మెంబర్ సలీం, నాయకులు మారుతీరెడ్డి, మారుతీస్వామి, సింగారెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, సాకమ్మ, అరుణ, ప్రభాకర్, సరస్వతి, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, రామాంజి, సునిత, లక్ష్మీ, లింగమ్మ, గంగాదేవి, మైనార్టీ నాయకులు మున్నా, రఫీక్, రవూఫ్ పాల్గొన్నారు.

ముస్లింలు జగన్‌కు అండగా నిలవాలి


మైనార్టీలతో సమావేశమైన సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ముస్లింలు అండగా ఉండాలని పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప కోరారు. ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని ముస్లింలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు పలు సమస్యలను సమన్వయకర్త దృష్టికి తీసుకొచ్చారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్‌జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. మైనార్టీలను ఉప ముఖ్యమంత్రి చేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని గుర్తు చేశారు. ముస్లింల సంక్షేమానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మరోసారి వైఎస్‌జగన్ ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, జీబీశివకుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్‌బాషా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాషాఖాన్, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, డైరెక్టర్ నాగరాజగౌడ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం


సామూహిక మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని, పట్టణంలో సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల సమస్యకు చెక్ పెట్టామని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. గురువారం పట్టణంలోని రాజీవ్‌గాంధీ సర్కిల్ వద్ద సామూహిక మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ గత ప్రభుత్వం మరుగుదొడ్లను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. అయితే తాను సమస్యను గుర్తించి జీజీఎంపీ నిధులు రూ.5 లక్షలు వెంటనే మంజూరు చేయించి సకాలంలో మరుగుదొడ్ల పనులను కూడా పూర్తి చేశామన్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ నరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, స్థానిక కౌన్సిలర్ సుభద్ర, కమిషనర్ రంగస్వామి, ఏఈ మురళి, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, ఎంపీపీ కవిత, కౌన్సిలర్లు అన్సర్, రమేష్, సుధాకర్‌నాయక్, నాగేంద్ర, సిద్దప్ప, నాయకులు ఆవుల శ్రీనివాస్,సత్యనారాయణరెడ్డి, రాజేష్, జయరాజ్, మంజునాథ్, సుధీర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు అంజలి,సైఫుల్లా,నవీన్, రాజు, కాంట్రాక్టర్ రాణాప్రతాప్ పాల్గొన్నారు.

మరోసారి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించండి

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ప్రజలను కోరారు. గురువారం ఆయన జిల్లేడుగుంట, భక్తరపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టామని ప్రజలకు వివరించారు. ఆనంతరం భక్తరపల్లిలో టీ దుకాణంలో టీ తాగారు. లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కోఆప్షన్ సభ్యులు ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్ ఉన్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు


గంగాదేవపల్లిలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చరణ్‌రెడ్డి తదితరులు

గోరంట్ల: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత తుంగలోతొక్కి, మరోమారు మోసం చేయడానికి వస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మొద్దని మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గంగాదేవపల్లి, గొల్లపల్లి, చన్నరప్పపల్లి, కాగానిపల్లి, బూదిలితండాలో సర్పంచ్ బోయ రామాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి చరణ్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పేదలకు మరింత మంచి జరగాలంటే మరోసారి జగనన్నను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సాహెబ్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల వెంకటరమణారెడ్డి, బూదిలి సహకార సంఘం అధ్యక్షుడు రఘురామిరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతులరామకృష్ణారెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు బూదిలి శ్రీనివాస రెడ్డి, రవీంద్రారెడ్డి, నార్సింపల్లి, మాజీ సర్పంచు శివారెడ్డి, బూదిలి మాజీ సంగిల్ విండో అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, నాయకులు శివారెడ్డి, రాజారెడ్డి, వెంకటరాముడు, జగనాథరెడ్డి, చెన్నకేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'ఉయ్యాలవాడ'కు నివాళి


ఉయ్యాలవాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్డి జేఏసీ నాయకులు

హిందూపురం టౌన్: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెడ్డి జేఏసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ దేశం కోసం ప్రాణాలర్పించిన మహావీరుడని, ఆయన పోరాటాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షుడు అంజన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, పట్టణ నాయకులు మదన గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో గొడవ

హిందూపురం అర్బన్: మండలంలోని దేవరపల్లిలో గురువారం మద్యం మత్తులో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. అరవింద్, మహేష్ వాట్సాప్‌లో అసభ్యకర ఫొటోలు పెట్టి వ్యాఖ్యలు చేశారని మహేష్ దేవరాజ్, పవన్, అనిల్‌కుమార్, అరవింద్ గొడవపడ్డారు. ఘర్షణలో పలువురుకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిందూపురం ఆస్పత్రికి తరలించారు. గ్రామాన్ని ఎస్‌ఐ శివశంకర్, సిబ్బంది సందర్శించి అల్లర్లు చేసుకోవద్దని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైస్సార్‌సీపీలోకి చేరిన వారితో సమన్వయకర్త ఈరలక్కప్ప

గుడిబండ: బూదిపల్లిలో గురువారం టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప గ్రామానికి చెందిన రాజప్ప, తండా సురేష్, క్రిష్టప్ప, హనుమంతు, రామాంజి దాదాపు పది కుటుంబాల వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు గిరిధర్, ఈరన్న, చంద్రశేఖర్, నాగరాజు, డీలర్ శివరాజు, శ్రీ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

పాంచజన్య విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్: నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియన్స్ ఇండియా పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఇటీవల 3– 10వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియన్స్ ఇండియా (ఎన్‌ఐఎస్‌ఏ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాంచజన్య పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి ముస్తఫా జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు, రిధా ఫాతిమా రెండవ ర్యాంకు సాధించింది. ఈ నేపథ్యంలో వీరికి బుధవారం రాత్రి ఢిల్లీలోని హయాత్ హెూటల్‌లో పద్మశ్రీ డాక్టర్ జితేందర్ సింగ్, ఎన్ఐఎస్ఏ అధ్యక్షుడు కుల భూషణ్ శర్మల చేతుల మీదుగా బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందుకున్నారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

24న వేంకటరమణస్వామి రథోత్సవం

హిందూపురం టౌన్: పట్టణంలో శనివారం పేట వెంకటరమణస్వామి రథోత్సవం పొరపాట్లకు తావులేకుండా జరుపుకుందామని రూరల్ అప్‌గ్రేడ్ సీఐ శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక కట్టకింద గల శ్రీరామ భజన మందిరంలో రథం లాగే వారు సన్నిధులు, ఆయకాల్లు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవం రోజు తీసుకుకోవాల్సిన జాగ్రత్తలు, నియమాలు, పద్ధతులపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి హెల్త్ మిక్స్ పంపిణీ


రాగి హెల్త్ మిక్స్ పాల పంపిణీని ప్రారంభిస్తున్న బీఈఓ ఇంద్రాణి

పావగడ: తాలూకా వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల 1 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు వేడి పాలతో పాటు రాగి హెల్త్ మిక్స్‌ను అందిస్తామని స్థానిక బీఈఓ ఇంద్రాణి తెలిపారు. స్థానిక ఆదర్శ విద్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన పథకంలో భాగంగా విద్యార్థులకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ తయారు చేసిన రాగి హెల్త్ మిక్స్‌ను అందిస్తున్నామన్నారు. అక్షర దాసోహ డీడీ శంకరనాయక్, బీఆర్పీ జి వెంకటేశ్, అన్నపూర్ణ ట్రస్ట్ సిబ్బంది రమేష్ ఈసీఓ వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థుల దీక్ష సమారోహం

లేపాక్షి: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్కౌట్ ఉద్యమ స్థాపకుడు బేడన్ పావెల్ జయంతి సందర్భంగా స్కౌట్ విద్యార్థుల దీక్ష సమారోహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థన నిర్వహించారు. స్కౌట్ జిల్లా కార్యదర్శి ఎస్.గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థులు స్కౌట్‌లో చేరడం వలన క్రమశిక్షణ, సేవాభావం అలవడతాయన్నారు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, సర్పంచ్ అశ్వత్తనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంజునాథ్, ఫిజికల్ డైరెక్టర్ రామాంజనేయులు, డీటీసీ నాగరాజుగుప్త, స్కౌట్ మాస్టర్లు నాగరాజు, అశ్వత్తనారాయణ, నారాయణ స్వామి, ఫణిభూషణరావు, నాగేంద్రబాబు, వెంకటరమణప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం


పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ హిందూపురం సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్: సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ హిందూపురం సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. గురువారం పట్టణంలోని మేళాపురంలో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లాతో కలసి ఆమె ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యానికి అధిక ప్రాధన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు రోషన్ అలీ, మణి, ముస్తఫా, టౌన్ ఏ బ్లాక్ కన్వీనర్ మన్సూర్, టౌన్ మైనారిటీ కన్వీనర్లు అయుబ్ బేగ్, షాజహాన్, టౌన్ యూత్ వింగ్ కన్వీనర్ అతిక్ రహమాన్, నాయకులు మహేష్, షఫీ, కిరోసిన్ బాబు, శ్రీరామ్ రెడ్డి, ఆసిఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంత, కూరగాయల మార్కెట్ వేలం

గుడిబండ: మండల కేంద్రంలోని సచివాలయం ఆవరణలో గురువారం పశువుల సంతతో పాటు కూరగాయలు, బస్టాండ్ ఆవరణలో సుంకం వసూలు కోసం వేలం పాటను నిర్వహించారు. పశువుల సంతను పట్టణానికి చెందిన సతీష్ రూ.80 లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. కూరగాయల మార్కెట్‌ను పురుషోత్తం అనే వ్యక్తి రూ.1.73 లక్షలు, బస్టాండ్ ఆవరణలో దినసరి సుంకం వసూలు కోసం రంగనాథ్ అనే వ్యక్తి రూ.1.53 లక్షలకు దక్కించుకున్నట్లు సర్పంచ్ కరుణాకర్‌గౌడ్, ఈఓఆర్డీ నాగరాజునాయక్ తెలిపారు.

అభివృద్ధిపై అధికారులే వివరించాలి

పెనుకొండ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతోంది, ఈ అభివృద్ధిని మండల సర్వసభ్య సమావేశంలో వివరించే బాధ్యత ఆయా శాఖల అధికారులకు లేదా? అని మండలాధ్యక్షురాలు గీత అధికారులను ప్రశ్నించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి రెవెన్యూ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు డుమ్మాకొట్టారు. సమావేశంలో విషయాన్ని గుర్తించిన ఎంపీపీ డుమ్మాకొట్టిన శాఖల అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీఓ విశ్వమోహన్, మండల కార్యాలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షులు చంద్రకళ, రామాంజనేయులు, ఏపీఎం జయమ్మ, సర్పంచులు అశ్వర్థప్ప, నాగరాజు, ఎంపీటీసీలు శివయ్య, అధికారులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

గోరంట్ల: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను గోరంట్ల పోలీసు స్టేషన్ ప్రాంగణంలో సీఐ సుబ్బరాయుడు, ఎక్సైజ్ అధికారుల సమక్షంలో గురువారం బహిరంగ వేలం వేశారు. 12ద్విచక్ర వాహనాలతోపాటు ఒక కారును అధికారులు వేలం వేశారు. వేలం ద్వారా రూ.5,41,920 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు సీఐ తెలిపారు.

భవిత కేంద్రం తనిఖీ

పెనుకొండ: పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సహిత విద్యా సమన్వయ కర్త ఆనంద్‌బాబు గురువారం సదర్శించారు. ఫిజియోథెరపిస్ట్ అనిల్‌కుమార్ ఫిజియోథెరఫి, సర్జరీ యొక్క ఆవశ్యకతను విద్యార్థుల తల్లిదండ్రులు, సమన్వయ కర్త ఆనంద్‌బాబుకు వివరించారు.

సంక్షిప్త సమాచారం

పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

అమరాపురం: లబ్ధిదారులకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందజేయాలని సీడీపీఓ పద్మావతి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. గురువారం మండలకేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. కేంద్రాల్లో రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. సూపర్‌వైజర్ కమలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగి పంట పరిశీలన

హిందూపురం అర్బన్: మండల వ్యసాయ అధికారి సురేంద్రనాయక్ గురువారంసంతేబిదనూరు, రామచంద్రాపురం, చౌళూరు గ్రామాల్లోని రాగి పంటను పరిశీలించారు. మండలంలో సాగు చేసిన రాగి పంటకు పట్టిన నల్లచీడ నివారణకు రోగార్ లీటరుకు 2 ఎంఎల్ కలుపుకుని పిచికారీ చేయాలన్నారు. ప్రభుత్వం రాగి పంటకుమద్దతు ధర క్వింటాకు రూ.3846 నిర్ణయించిందన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అమరాపురం: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వెంకటసుబ్బయ్య గురువారం పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల కోసం మండలంలో 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే ఆయా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆర్‌ఐ గిరియప్ప, వీఆర్వో క్రిష్టప్ప ఉన్నారు.

నేడు మంత్రి పర్యటన

పరిగి: మండలంలో శుక్రవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పలు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం పర్యటించనున్నారని ఆ పార్టీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు పైడేటిలో ప్రారంభించి శీగిపల్లి, బీచిగానిపల్లి, ఊటుకూరు, ఎర్రగుంట, శాసనకోట, హొన్నంపల్లి పంచాయతీ గ్రామాల్లో పర్యటిస్తారన్నారు.

డ్వాకా రుణాల స్వాహాపై విచారణ

సోమందేపల్లి: మండలంలోని పత్తికుంటపల్లిలో నానావళి, శ్రీ సత్యసాయి సంఘాల రుణాలు గోల్ మాల్‌పై విచారణ చేపట్టినట్లు ఏపీఎం రామాంజనేయులు గురువారం తెలిపారు. సంఘం సభ్యులు చెల్లించిన జమ మొత్తాలు పాలసముద్రం కెనరా బ్యాంకులో యానిమేటర్ జమ చేయకపోవడంపై ఫిర్యాదు వచ్చిందన్నారు. సీసీ.హనుమంత రెడ్డి తోపాటు బ్యాంకు కు వెళ్లి విచారణ జరిపినట్లు తెలిపారు.

25న మూర్ఛవ్యాధి శిబిరం

పెనుకొండ: పట్టణంలోని ఘనగిరి పాఠశాలలో ఈ నెల 25న మూర్ఛవ్యాధి శిబిరం నిర్వహిస్తున్నట్లు జేవీవీ నాయకులు హరి, నబి, ఇమ్రాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం జరుగుతుందన్నారు.వివరాలకు 9491355200, 7680824364, 9398913631 లో సంప్రదించాలన్నారు.

గజవాహనంపై వేంకటేశ్వరుడు

అమరాపురం: మండల కేంద్రంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గజ వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం రాత్రి ఆలయంలో స్వామికి భక్తులు గజేంద్ర వాహనంపై ఉయ్యాల ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామికి అర్చకుడు శ్రీనిధిభట్టాచార్యులు వివిధ రకాల సేవలను చేశారు. ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.